కర్నూలు । నంద్యాల
వార్త
3 జనవరి 2023 మంగళవారం పేజీలు 4

# నయనందకరంగా శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి కళ్యాణమహోత్సవం..

**బేతంచెర్ల, జనవరి2, ప్రభాతవార్త:**
ఎర్రమల్ల కొండల్లోని మద్దిలేరు సమీపాన కొలువైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం నయనందకరంగా జరిగింది. ఈవో పాండురంగా రెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడుల ఆధ్వర్యంలో ప్రారంబమైన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరిగింది. తెల్లవారు జామున 3గంటల నుండి స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 4గంటల నుండి భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. అనంతరం చైర్మన్, ఈవోల ఆధ్వర యంలో స్వామివారి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయం నుండి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కళ్యాణవేదిక దగ్గరకు మంగళవాయిద్యాల మధ్య తీసుకురావడం జరిగింది. పట్టువస్త్రాలను సీఐ ప్రీతమ్‌రెడ్డి, ధర్మకర్తల మండలి



సభ్యులు తీసుకుని రావడం జరిగింది. అనంతరం వేదపండితులు జ్వాల చక్రవర్తి, ప్రధాన అర్చకులు మద్దిలేటిస్వామిల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి కళ్యాణ తంతును అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.

4లో

## ఘనంగా వైకుంఠ..
## ఏకాదశి వేడుకలు

- ప్రత్యేక పూజలు చేసిన పీఠాధిపతి
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, జనవరి 2, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పాతూరులో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా వెంకటేశ్వరస్వామికి మంగళ హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ ద్వారాన్ని పీఠాధిపతి ప్రారంభించారు. అనంతర ం పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. ఈ వేడుకల్లో ఏపి నుండే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.



# చెత్త సేకరించండి మహాప్రభూ..!

- గ్రీన్ అంబాసిడర్లు వున్నా.. పలితం సున్నా..
- పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలను వీడని 'చెత్త' కష్టాలు
- ఇంట్లో చెత్త ఎక్కడ వేయాలో తెలియక ప్రజల కష్టాలు





**కొలిమిగుండ్ల, జనవరి 2, ప్రభాతవార్త :**
మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో సుమారు 10వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. మండలకేంద్రం కావడంతో ఎక్కువగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు, వివిధవర్గాల ప్రజలు, నివసిస్తున్నారు. అయితే వీరు ప్రతిరోజు ఇంట్లో లభించే చెత్తను ఎక్కడ వేయాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రం, పెద్ద పంచాయతీ అయినప్పటికీ ఇంటింటి చెత్త సేకరణ చేపట్టకపోవడం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం అర్థమవుతోంది. ప్రభుత్వం చెత్తసేకరణ కోసం లక్షలాది రూపాయలను వెచ్చించి, డంపింగ్‌యార్డ్ నిర్మాణం చేపట్టింది. పంచాయతీ అధికారులు, పంచాయతీ కారి ్మకులు, చెత్త బండ్లు, వాహనాలు అన్నీ అందుబాటులో వున్నా ప్రజల నుండి చెత్తను సేకరించక పోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇంటింటి నుండి చెత్త సేకరిస్తామంటూ గతంలో పొడి చెత్త, తడిచెత్త కోసం అంటూ ప్రజలకు లక్షలు వెచ్చించి చెత్త బుట్టలను సైతం పంపిణీ చేశారు. అన్నీ అందుబాటులో వున్నా చెత్త సేకరణ ప్రారంభం కాకపోవడం కొలిమిగుండ్ల ప్రజలకు చెత్త కష్టాలు తీరడం లేదు. కోట్లాది రుపాయాలు వివిధరకాల పన్నులు రూపంలో చెల్లిస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ప్రజలు వాపోతున్నారు. చేసేది లేక చెత్తను సంచుల్లో వేసుకొని ప్రధార రహదారుల పక్కన, సమీపంలోని ఎర్రవాగులో పడేయాల్సి న దుస్థితి నెలకొందని వాపోతున్నారు. దీంతో మీర్జాపురం ప్రధాన రహదారితో పాటు, బనగానపల్లె రహదారికి ఇరువైపులా ప్రజలు పడేసిన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహన చోదకులు, ప్రయాణికులు, పాద చారులు సైతం కంపును పీల్చుకుంటూ తిరగాల్సి న దుస్థితి నెలకొంది.

**చెత్త నుండి సంపద కాగితాలకే పరిమితం:**
చెత్త నుండి సంపద సృష్టించాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు లక్షలాది రూపాయల నిధులు వెచ్చించి, గ్రామాల్లో వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లు నిర్మించారు. మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో ఇది నిరుప యోగంగా మారింది. షెడ్డు మొత్తం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగంఅయ్యాయి. అన్ని వ్యవస్థలు అందుబాటులో వున్నా కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు కష్టాలు తప్పడ ంలేదని పలు వురు ఆరోపి స్తున్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి, కొలిమిగుండ్లను స్వచ్ఛ కొలిమిగుండ్లగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టాలని ప్రజలు

పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం .. కొలిమిగుండ్ల పట్టణ ప్రజలకు శాపంగా మారింది. అన్నీ వున్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా .. గ్రామ పంచాయతీలో అన్ని వ్యవస్థలు, సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు అందుబాటులో వున్నా గ్రామంలో చెత్త సేకరణపై మాత్రం అధికారులు దృష్టి సారించడం లేదు. ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నా పంచాయతీ అధికారులు తమ నిర్లక్ష్య ధోరణిని మాత్రం వీడడంలేదు. దీంతో కొలిమిగుండ్ల ప్రజలకు 'చెత్త కష్టాలు' తప్పడంలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పరిపాలనా సౌలభ్యం కోసం ప్రత్యేక ఉద్యోగులు, సిబ్బందిని అందుబాటులోకి తీసుకవచ్చింది. స్వచ్ఛా గ్రామాల పేరుతో గ్రీన్ అంబాసిడర్లను నియమించి వేతనాలు అందిస్తున్నారు. కానీ మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో మాత్రం ప్రజలకు కనీసం చెత్త కష్టాలు తీరడంలేదు. ఇంటింటి చెత్త సేకరణపై పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో 'ఇంకెన్నాళ్లీ చెత్త కష్టాలు' అంటూ ప్రజలు అవేదన చెందుతున్నారు.

## సచివాలయ వ్యవస్థ..
## ఎవరికి ఉపయోగం..!?

**పత్తికొండ, జనవరి2, ప్రభాతవార్త:**
పత్తికొండ పట్టణంలో 6వ సచివాలయంలో గత మూడు సంవత్సరాల నుండి పెన్షన్ల కోసం అన్ని అర్హతలు ఉన్నా పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నా సచివాలయ ఉద్యోగుల, వలంటరీలు ఎవరికి ఉపయోగపడడంలేదని గత మూడు సంవత్సరాల నుండి దరఖాస్తు చేసుకుంటున్నా సచివాలయ ఉద్యోగస్తులు మా వైపు చూడకుండా పెన్షన్ వచ్చే సమయంలో ఏదో ఒక కారణం చెబుతూ సచివాలయ వ్యవస్థ ఎవరికి ఉపయోగపడడంలేదని 50 ఇళ్లకు ఒక వలంటరీని ఏర్పాటు చేసిన సచివాలయ కార్యాలయంలో 11మంది ఉద్యోగులను నియమించిన సక్రమంగా పనిచేయడంలేదని లబ్ధిదారు ఈర్లదిన్నె చంద్రావతి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి మా త్రం 1వ తేది తలుపులు తట్టి పెన్షన్ ఇస్తానని గొప్పలు చెబుతున్నారని తన భర్త చనిపోయి 3 సంవత్సరాలు అవుతు ందని వయస్సు 60 సంవత్సరాలు దాటినా పెన్షన్ అర్హతలు అన్ని ఉన్నా నాకేందుకు పెన్షన్ రాదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వలంటరీలు, సచివాలయ ఉద్యోగులు మా ఇంటి వైపు కన్నెత్తి చూడలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సచివాలయలంలో పనిచేసే ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావడంలేదని 50ఇళ్లకు ఒక వలంటరీని ఏర్పాటుచేసిన ప్రయోజనంలేదన్నారు. ఇలాంటి వ్యవస్థను ఎందుకు తెచ్చావు అని అవ్వతాతలు చర్చించుకుంటున్నారు. దరఖాస్తు చేసుకున్న 24గంటల్లో లబ్దిదారునికి అందిస్తామని చెప్పి ఆరుమాసాల తరువాత పెన్షన్ ఇస్తున్నారన్నారు. 6వ సచివాలయ ఉద్యోగులకు ప్రజలకు సేవ చేసే గుణం కూడా లేదన్నారు. సచివాలయాలను పర్యవేక్షించే అధికారులు సక్రమంగా పర్యవేక్షించకపోవడం వల్ల ఇలా వ్యవహరిస్తున్నరన్నారు.



# స్పందనకు వస్తే.. స్టేషన్‌కు..!

: న్యాయం కోసం డిమాండ్ చేసిన వృద్ధురాలని స్టేషన్‌కు పంపించిన కలెక్టర్
: నాలుగు గంటల పాటు.. 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో..!
: ఇదెక్కడి న్యాయం అంటున్న బాధితురాలు

కలెక్టర్ దొరవారి సముఖమున మాట్లాడటం రాని ఓ బాధితురాలు తన ఆక్రోశం వెల్లకెక్కింది... దొరవారికి కోపం వచ్చింది... ఆమెను పోలీసులకు అప్పగించి స్టేషన్‌కు పంపించారు.... ఇలా కూడా చేస్తారా అంటూ ఆ పల్లెటూరు వృద్ధురాలు స్టేషన్ లో కూర్చుని ఏడ్చింది... తనకు న్యాయం వద్దు దొరవారి సభకు రావడం వద్దు, నా దారిన నేను పోతాను మహాప్రభో... అని పోలీసులను అడుక్కుంది.. కాదు కూడదు తమ పోలీస్ సారు లేరు, అందునా దొరవారి ఆదేశం కావున పంపించడం కుదరదు అంటూ నాలుగు గంటల పాటు స్టేషన్లో కూర్చోబెట్టారు. విషయం తెలుసుకున్న ఆమె కుమారుడు దేవనకొండ నుంచి కర్నూలుకు వచ్చి అవసరమైన పత్రాలు పోలీసులకు చూపించి తల్లిని తీసుకెళ్లాడు. ఈ విషయంలో వృద్ధురాలి వేదన ఒక విధంగా ఉంటే ఆమె వేదనను చూసిన చూపర్లు మరో విధంగా స్పందించారు. ఏది ఏమైనా స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళను పోలీస్ స్టేషన్‌కు తరలించడం విమర్శలకు తావిచ్చింది. బాధితురాలు నిరక్ష్యరాస్యురాలైన పల్లెటూరి వృద్ధురాలు. ఆమె మాట తీరులో ఆవేదన కలవడంతో అధికారుల ముందు ఎలా మాట్లాడాలో తెలియలేదు. తనకు న్యాయం చేయకపోతే విషం పుచ్చుకొని చస్తానంటూ అధికారులను డిమాండ్ చేసింది.



పోలీసు స్టేషన్‌లో బాధితురాలు.

● వివరాలు 2లో

**కర్నూలు, జనవరి 2, ప్రభాతవార్త :**
బాధితురాలి ఆవేదన నాణానికి ఒకవైపు కాగా... జిల్లా కలెక్టర్ అంటే జిల్లాలో సమస్యలు పరిష్కరించడంతో పాటు, అటు ప్రభుత్వానికి... ఇటు ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సి న పదవి అయినది. అందున జిల్లాకు వచ్చిన ఆయన సంవత్సరం పైగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇంకా సమస్యలు వస్తూనే ఉన్నాయి. జిల్లాలో సమస్యల సంఖ్య తగ్గేలా లేదు. ఈ నేపథ్యంలో అప్పటికే స్పందన కార్యక్రమం ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ కోటేశ్వరరావు ఆమె మాటలకు అసహనం వెలిబుచ్చారు. బాధితురాలు తనకు న్యాయం చేయకపోతే విషం తాగుతానని చెప్పడంతో ఆయన అసహనం పెరిగింది. దీంతో స్టేషన్‌కు తరలించాలని పోలీసులను ఆదేశించారు. అక్కడి మహిళా పోలీసులు ఆమెను స్టేషన్ తరలించారు దీంతో స్పందన కార్యక్రమం పై విమర్శలు చర్చజరగడం ప్రారంభమైంది.
దేవనకొండ మండలం కప్పట్రాళ్ల కు చెందిన బోయ బండ్లక్క తమ పొలం ఇతరులు తమకు తెలియకుండా ఆన్లైన్ చేయించుకున్నారని స్పందనలో ఫిర్యాదు చేసేందుకు వచ్చింది. ఫిర్యాదు రాయించుకుని కలెక్టర్కు ఇచ్చింది. అయితే ఆ స్థలం తమదే అన్న ఆధారాలు ఆయన రెవెన్యూ పత్రాలను ఆమె తీసుకురాలేదు. కలెక్టర్ ఆ విషయం అడిగాడు. అంతేగాక ఆమె ఫిర్యాదు పై ఆయన విచారించినట్లు సమాచారం. పూర్తి పత్రాలు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అయితే ఆమె తనకు న్యాయం చేయకపోతే విషం తాగి చస్తామంటూ వాపోయింది.. చస్తానడం తప్పు... భూములు కబ్జా చేయడం తప్పు... కావున ఇరుపక్షాలపై చర్యలు తీసుకుంటాను అనే విధంగా అధికారులు అన్నారు. అయినప్పటికీ ఆమె తన ఆవేదనను చెప్పుకుంటూ అధికారుల మాట వినలేదు. దీంతో ఆమెను స్టేషన్‌కు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడే ఉన్న మహిళా పోలీసులు ఆమెను 3 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. మహిళా పోలీసులు సైతం తన పోలీస్ దురుసుతనాన్ని..

# 18 మండలాల తహశీల్దార్‌లకు, ఇద్దరు ఆర్డీఓలకు షోకాజ్ నోటీసులు..

- స్పందనలో జిల్లా కలెక్టరు అదేశాలు జారీ
- విడియోకాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన ఎంపిడిఓలకు షోకాజ్ నోటీసులు

**నంద్యాల, జనవరి 2, ప్రభాతవార్త:**
స ్పందన కార ్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసిక పుత్రికగా వెలుగొందు తున్నప్పటికి కిందిస్థాయి అధికారుల పనితీరు మెరుగుపరచుకోకపోవడంతో జిల్లాలోని 18 మండలాల తహశీల్దార్‌లకు, ఆత్మకూరు, డోన్ ఆర్డ ీఓలకు, స్పందన సమావేశానికి విడియోకాన్ఫరెన్స్‌లో గైర్హాజరైన ఎంపిడిఓలకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్యను, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డిని అదేశించారు. సోమవారం స్పందన కార్య క్రమం కలెక్టరేట్ కార్యాలయంలోని సెంటనరీ హాల్‌లో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచివచ్చిన ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తుఉ స్వీకరించారు. ప్రతిసోమవారం స్పందన కార్యక్రమం జరుగుతున్నప్పటికి తహశీల్దార్‌లు ఉదాసీన వైఖరీ వ్యవహరిస్తున్నారని బియాండ్‌ఎస్‌ఎల్‌ఎలో ఉండి ఇప్పటివరకు ఒపెన్‌చేయని మిడుతూరు, గడివేముల, ఆళ ్లగడ్డ, నందికోట్కూరు తదితర 18 మండలాల తహశీల్దార్‌లతో పాటు వారిని అజమాయిషీ చేయాల్సి న ఆత్మకూరు, డోన్ ఆర్డీఓలకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలన్నారు. అవుట్‌సైడ్స్, రేషన్‌కార్డులకు సంబంధించి దరఖాస్తులు బియాండ్ ఎస్‌ఎల్‌ఎలో ఉన్నాయి. స్పందన సమస్యలను పరిష్కరించి సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయని అధికారులకు కూడ నోటీసులు ఇవ్వాలని అదేశించారు. వార్త పత్రికల్లో ప్రతిరోజు వచ్చే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారులు వెంటనే యాక్షన్ టేకెన్ రిపోర్టుతో పాటు రిజాయిందర్లు పంపాలని అధికారులను అదేశించారు. సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు



కోవెలకుంట్ల మండలం బిజినేముల నివాసి దూదేకుల గోవిందమ్మ ఆరోగ్యశ్రీ కింద సర్జరీ చేయించుకున్నారని మొదటగా రూ.10 వేలు వచ్చిందని రెండవ దఫాగా సొమ్ము రాలేదని ఆమె ఫిర్యాదు చేశారు. డోన్ మండలం కొత్తకోట నివాసి రాంబాబు తన స్థలానికి సంబంధించి వాటిలో ఇళ్ళను తొలగించారని నష్టపరిహారం ఇప్పించి నా ్యయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో 255 మంది ఆర్జ ీదారులు తమ సమస్యలపై కలెక్టరు, జేసిలకు దరఖాస్తులు సమర్పించారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎండార్స్ చేస్తు అదేశాలు జారీచేశారు.

# నారా వారిదే గుంటూరు నరమేధం..!



- సేవ పేరుతో రాజకీయ సభలు ఏంటి?
- రాజకీయాల కోసం ఇంకెంత మంది పేదలను సమాధులు చేస్తారు?
- గుంటూరు ఘటనలో చంద్రబాబును అరెస్టు చేయాలి
- మేయర్ బి వై రామయ్య

**కర్నూలు మున్సిపల్, జనవరి 2, ప్రభాతవార్త:**
గుంటూరులో జరిగిన నరమేధం నారా చంద్రబాబు దేనని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, కర్నూలు నగరమేయర్ బివై రామయ్య అన్నారు. గుంటూరు నగరం వికాస్ నగర్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉయ్యూరు ఫౌండేషన్ అధ్వర్యంలో అన్నగారి జనతా వస్త్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణి జరగ్గా తోపులాట జరిగి ముగ్గురు బలైన సంగతి తెలిసిందే. ఈఘటనకు చంద్రబాబే కారణమని సోమవారం కర్నూలు కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్‌లు హాజరయ్యారు. ఈసందర ్భంగా మేయర్ మాట్లాడుతూ సేవపేరుతో చంద్రబాబు రాజకీయం చేయడం దుర్మార్గమని, ఆయన ప్రచార పిచ్చివల్ల మూడు ఘటనల్లో ఇప్పటికి 40 మంది బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత కానుకలని రాజకీయ సభల తరహాలో గత 10 రోజులుగా గుంటూరు జిల్లాలో ప్రచారం చేశారు తప్ప అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చంద్రబాబు చేయలేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమె ్మల్యే హాఫిజ్‌ఖాన్ మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పయాత్ర లక్షల మంది మధ్యతో జరిగిందని అప్పుడు పోలీసులు సహకరించకపోయినా ఎక్కడా కూడ చిన్నపాటి ఘటన జరగకుండా వైసీపీ జాగ్రత్తలు తీసుకుందన్నారు. చంద్రబాబు మాత్రం డ్రోన్ విజువల్స్ కోసం జనమంతా ఒకేవైపు ఉండేలా, తొక్కిసలాట చేసుకునేలా ఏర్పాట్లు ఉంటాయని వద్దని పోలీసులు ఎంత వారించినా చంద్రబాబు వినడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు సితర సత్యనారాయణమ్మ, నాయకులు సిహెచ్ మద్దయ్య, ఎన్ గోపాల్‌రెడ్డి, బెల్లం మహేశ్వర్‌రెడ్డి, ధనుంజయ అచారి, శివరాం, విక్రంసింహారెడ్డి, షాషావలి, శ్రీనివాసరెడ్డి, బత్తుల లక్ష్మీకాంతయ్య, తిరుపాలు, చిన్న, శ్రీను, యూనుస్, బంగారు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమానికి 71 ఫిర్యాదులు..

**కర్నూలు క్రైమ్, జనవరి, 02, ప్రభాతవార్త :**
స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 71 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని రైతుల పండించిన వరి బస్తాలను ఒక కమిషన్ ఏజెంట్ తీసుకు వెళ్లి వ్యాపారస్తులకు అమ్మి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు జోహారపురం కు చెందిన వెంకటరాముడు ఫిర్యాదు చేశారు. బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశారని కర్నూలు కు చెందిన పద్మజ ఫిర్యాదు చేశారు. అమడగుండ్ల గ్రామంలో కొందరు వ్యక్తులు కలిసి ల్యాండ్ మాఫియా చేస్తున్నారని కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామానికి చెందిన సయ్యద్ అబ్దుల్ రసూల్ ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకోని మోసం చేశారని కర్నూలు చెందిన ప్రశాంత్ కుమార్ ఫిర్యాదు చేశారు. వివిధ కంపెనీలలో డబ్బులు పెట్టుబడి పెడితే 75 రోజుల్లో రెండింతలు అవుతు ందని చెప్పి ఒక వ్యక్తి మోసం చేశారని కర్నూలు కృష్ణానగర్‌కు చెందిన శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. డిఎస్పీ వెంకటాద్రి నాగ భూషణం లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావుతదితరులు పాల్గొన్నారు.



# కన్వీనర్లు వైసిపి సైనికుల్లా పని చేయాలి -ఎమ్మెల్యే

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి - బైరెడ్డి సిద్దార్థరెడ్డి



**నందికొట్కూరు, జనవరి 2, ప్రభాతవార్త:**
ప్రభుత్వం నూతనంగా నియమించబడిన సచివాలయ కన్వీనర్లు సైనికుల్లా పని చేయాలని, రాష్ట్ర ముఖ్య మంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. సోమవారం సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో స్తానిక చాముండీ పంక్షన్ హాలులో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్‌సిపి జిల్లా కో-ఆర్డీనేటర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కంటే నెరవేర్చిన పనులు ఎక్కువఅన్నారు. గడప గడప కార్యక్రమంలో వచ్చిన సమస్యలను గుర్తించాలని, ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి జగన్‌మోహన్‌రెడ్డి సి.యం.చేయాలన్నారు. లబ్దిదారులకు అందిన ప్రభుత్వ ఫలాలు వైయస్సార్‌సిపి ప్రభుత్వం వలన వచ్చాయని ప్రజలకు తెలుపాలన్నారు. ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించింధి అంటే అందుకు కారణం వాలెంటరీ వ్యవస్థ అన్నారు. ప్రతి పక్షాలు, కొన్ని మీడియా సంస్థలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు చేస్తే ఇచ్చిన మాట నిలబెట్టుకునేది సి.యం.జగన్ అని, 2019 కంటే వచ్చే ఎన్నికల్లో అధిక మెజార్టీ సాధిద్దామని తెలిపారు. బాధుడే బాధుడు అనే కార్యక్రమంలో రాష్ట్రంలో ధరలు పెరగాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దానిని కన్వీనర్లు ప్రజలకు వివరించాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ వైకాపా అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ షకూర్‌మియ్య, జడ్పీటీసులు, యం.పి.టి.సులు, సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి..బివి



**ఎమ్మిగనూరు, జనవరి 02 ప్రభాతవార్త:** జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27వ తేది నుండి యువగళం పాతయాత్రను కుప్పం నుండి నిర్వహిస్తున్నారని, ఈ పాదయాత్ర జనవరి 27వ తేది నుండి 400 రోజులు 4000వేల కీలోమీటర్లు ఉంటుందని కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గోని పాదయాత్రను జయప్రదం చేయాలని ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక స్వగృహం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి అన్ని వర్గాల వారిని మోసం చేసి అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏపి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా తీర్చిదిద్దిన ఘనత వైసిపి ప్రభుత్వానిది అని మండిపడ్డారు. ఇటువంటి సమయంలో యువతకు అండగా ఉండాలనే ఉద్దేశంతో యువత హక్కులు, సమస్యలపై ఒక నివేదిక ఉండాలనే ఉద్దేశంతో ఈ యువగళం కార్యక్రమం దాదాపు 100కు పైగా నియోజక వర్గాల్లో కొనసాగుతుందని తెలిపారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోని యువగళం పాదయాత్రను జయ ప్రదం చేయాలని కోరారు.

## స్పందనకు వస్తే.. స్టేషన్‌కు..!
(తరువాయి)

ప్రదర్శించారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న పాత్రికేయులు విషయం ఏమిటంటే ఆరా తీస్తుంటే పోలీసులు బాధితురాలని మందలించారు. పాత్రికేయులతో వాదించారు. దీంతో అసలు విషయానికి ఆజ్యం తోడైంది. అక్కడ ఉన్న ఇతర స్పందన ఫిర్యాదుదారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, స్థానికులు ఆ వివాదం చూసి స్పందనకు వస్తే కలెక్టర్ పోలీసు స్టేషన్‌కు తరలించారా అంటూ ప్రశ్నించారు. అయితే ఆమెను తీసుకెళ్తున్న పోలీసులు సరైన సమాధానం చెప్పలేదు. బాధితురాలు మాత్రం ఏడుపుతో కూడిన మాటలలో స్పష్టంగా చెప్పలేకపోయింది. దీంతో స్పందనకి వెళ్తే పోలీస్ స్టేషన్ పంపిస్తారా... ఇదెక్కడి న్యాయం అంటూ అక్కడివారు చర్చించుకోవడం ప్రారంభమైంది. ఏది ఏమైనా స్పందన కార్యక్రమమే కాకుండా పలు విషయాలలో తీరిక లేకుండా కష్టపడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు ఇలాంటి చిన్న విషయాలలో సహనం కోల్పోవడంతో ఆయన పడుతున్న శ్రమ ప్రజలకు కనిపించకుండా పోయే అవకాశం ఉంది. అంతే కాక ఇలాంటి చిన్న విషయాలతో కలెక్టర్ పై ఉన్న నమ్మకం తగ్గే అవకాశం ఉంది.

## అందరి సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం కృషి
- ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్



**కర్నూలు మున్సిపల్, జనవరి 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నారని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అనా న్నరు. సోమవారం నగరంలోని 8వ వార్డు 21వ సచివాలయ పరిధిలోని గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్న ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డు నాయకులు, జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబరు నయిమ్ పాషా, యూసుఫ్, బసిత్, మాజీ కార్పొరేటర్ శేషన్న, నూరుల్లాహ్ సాహెబ్, హకీమ్ భాయ్, షాకిర్, శ్రీను, ముస్తాక్‌హుసేన్, కిరణ్, అశ్రఫ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలి
- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వీరేష్

**ఆలూరు, జనవరి 2, ప్రభాతవార్త :** పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరు ఇష్టపడి చదవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వీరేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని మోడల్ స్కూల్‌లో పాఠశాల కమిటీ చైర్మన్ హనుమయ్య విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సిఎం జగన్ విద్యారంగానికి పెద్దపీఠ వేశారన్నారు. విద్యార్థులు కూడా ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'నేలబిలం ఆలయ అభివృద్ధికి విరాళం ..'

**బందార్లపల్లె(కొలిమిగుండ్ల), జనవరి 2, ప్రభాతవార్త :** మండలంలోని బందార్లపల్లె సమీపంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నేలబిలం మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి అవుకు మండల సనుగొండ్ల గ్రామానికి చెందిన టీచర్ బాచం రామ్మోహన్‌రెడ్డి రూ.50వేలు విరాళాన్ని అందజేశారు. ఈమేరకు సోమవారం నేలబిలం క్షేత్రానికి చేరుకొని ఆలయ కమిటీ చైర్మేన్ బాలవెంకటరెడ్డికి ఈమొత్తాన్ని అందజేశారు. తమ ఇంటి దైవమైన మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం ఈ నిధులు అందజేసినట్లు బాచం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి
- ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు కోటమలిగే ఆనంద్

**ఆలూరు, జనవరి 2, ప్రభాతవార్త :** క్రీడా పోటీల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు కోటమలిగే ఆనంద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొలగవల్లి కొట్టాల గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆటల పోటీలను యోహోను, సురేష్, చంద్రల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు గ్రామంలోని యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు కోటమలిగే ఆనంద్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సత్యానందం, భాస్కర్, గ్రామపెద్దలు దేవిపుత్ర, రంగస్వామి, రాయప్ప, ఆశీర్వాదం, ఆనంద్, మల్లేష్, దానప్ప, రాజు, ధర్మన్నకుమార్, పత్తికొండ ప్రసాద్, ఆర్ భాస్కర్, సురేష్ ప్రతాప్ తదితరులున్నారు.

## ఎస్‌టియుటు క్యాలెండర్ ఆవిష్కరణ

**హొళగుంద, జనవరి 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని మండల పరిషత్ కన్నడ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌టియు 2023నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం ఎన్ మల్లికార్జునగౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఎస్‌టియు నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కొత్త ఏడాదిలో అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్నడ పాఠశాల మండల అధ ్యక్ష, కార్యదర్శులు పాండురంగ, చంద్రమౌలేశ్వరరావు, మండల ఆర్థిక కార్యదర్శి ధనుంజయ, సీనియర్ నాయకులు జె రమేష్, దొడ్డబసప్ప, ఎస్ పోతురాజు, ఎల్ పద్మావతి, సరోజమ్మ, సుమలత, నాగరాజు, పరుశురాముడు, కె హనుమంతప్ప, బిటి కలందర్, ఈరన్న, శేఖరప్ప, పుల్లయ్య, పరమేష్, మూస, శ్రీధర్, మదన్‌గోపాల్, రామకృష్ణ తదితరులున్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఆలూరు, జనవరి 2, ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకలు ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపిపి భర్త శ్రీధర్, మొబైల్ షాపు నిర్వాహకులు లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో ఎస్ఐ రామానుజులు కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామానుజులు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఎస్ఐ పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ రామానుజులును పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, వంశీ, ప్రకాష్, ఈరన్న, విక్రమ్ తదితరులున్నారు.

## వీఆర్వో,వీఆర్‌ఏలపై చేసిన అవినీతి ఆరోపణలు దారుణం

**ఎమ్మిగనూరు, జనవరి 02 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి వీఆర్ఏ, వీఆర్వోలపై చేసిన అవినీతి ఆరోపణలు దారుణమని బిజేపి ఎమ్మిగనూరు ఇంచార్జీ కేఆర్.మురహరి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వాఖ్యాలను ఖండించారు. ఎమ్మెల్యే అధికారంలో ఉండా అవినీతి ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందని, ఏమైనా ఆదారాలు ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఏ ఆదారం లేకుండా వారిపై అవినీతి ఆరోపణలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. అలాగే స్పందనలో ప్రజలు ఎవరైనా ఫీర్యాదులు చేస్తే వారిని వైసిపి నాయకులు వ్యక్తిగతంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు.

## నూతన సంఘపెద్దలు ఎన్నిక



**మాధవరం(మంత్రాలయం), జనవరి 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న సిఎస్ఐ(చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా) చర్చి సంఘంలో సోమవారం నూతనంగా సంఘపెద్దలను ఎన్నుకున్నారు. వీరు రెండు సంవత ్సరాల పాటు సంఘపెద్దలుగా తమ సేవలను అందిస్తారు. వీరిని సంఘకాపరి రాజన్న ఆధ్యక్షతన ఎన్నుకున్నారు. వీరిలో మైతి జగన్నాథ్, వాకిలి జయరాజు, మేకల పౌలు, పప్పు ఇసా ్కు, ఇబ్రహీంపురం హానోకు, గిడ్డయ్య సురేష్, దుళ్ళయ్య అశోక్‌లను నూతన సంఘపెద్దలుగా ఎన్నుకోవడం జరిగింది. సంఘకాపరి వీరికి ప్రత్యేక ప్రార్ధనలతో దీవించి చర్చిని, సంఘాన్ని అభివీద్ధి బాటలో నడిపించాలని ఆశీర్వదించారు.

## ఎన్‌ఎస్‌సి బిఎవి (యూఆర్‌హెచ్)లో న్యూఇయర్ సంబరాలు

**నంద్యాల హాస్పటల్, జనవరి 2, ప్రభాతవార్త:** స్టార్ సొసైటి అధ్వర్యంలో నందమూరినగర్‌లో నిర్వహించబడుతున్న నేతాజి సుభాష్‌చంద్రబోష అవశ్య విద్యాలయంలో నూతన సంవత ్సర వేడుకలకు ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యురాలు వై రాజేశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల మధ్యలో కేక్‌ను కట్‌చేసి నూతన సంవత ్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన వాటిలో పలువురిని అకర్షించాయి. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ 2022లో జరిగిన సంఘటనలు స్మరించుకొని ఈనూతన సంవత ్సరంలో అందరు ఆనందంగా ఉండాలని బాగ చదువుకోవాలని మంచి క్రమశిక్షణతో మెలగాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో స్టార్ సొసైటి సెక్రెటరీ జి సుబ్బరాయుడు, హాస్టల్‌వార్డన్ నాగలక్ష్మి, జ్యోతి, వుశేన్‌బి, ఎన్ఐపి రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేసిన అనుచిత వాఖ్యాలు వెనక్కు తీసుకోవాలి

**ఎమ్మిగనూరు, జనవరి 02 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి వీఆర్వో, వీఆర్‌ఏలపై చేసిన అనుచిత వాఖ్యాలు వెనక్కు తీసుకోవాలని వీఆర్‌ఏలు డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం నుండి వచ్చిన వీఆర్‌ఏలు ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం నందు ధర్నా చేపట్టారు. దిక్కులేని శవాల పంచనామా నుండి పోలాల రీసర్వే లాంటి వ్యయప్రయాసలతో కూడిన అనేక పనులను గ్రామాల్లో వీఆర్‌ఏలు చేస్తున్నారని అలాంటి మాపై ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అవినీతి వాఖ్యాలు చేయడం బాదాకరం అన్నారు. వీఆర్వో, వీఆర్‌ఏలపై చేసిన అనుచిత వాఖ్యాలు వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## రేపు ఫించను వారోత్సవాలు

**కోవెలకుంట్ల, జనవరి 2, ప్రభాతవార్త :** రేపు కోవెలకుంట్లంలోని విఆర్‌యస్‌అర్ ఫంక్షన్ హాలు నందు ఫించను వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు యంపిడిఓ మహమ్మద్‌దౌలా చెప్పారు. సోమవారము అయన మాట్లాడుతూ కోవెలకుంట్ల మండలానికి సంబందించిన ఈ నెల 4వ తేది బుదవారము పించను వారోత్స వాలు ఏర్నాట్లు చేశామని చెప్పారు. ఈవారోత్స వాలకు యంయల్‌ఎ కాటసాని. రామిరెడ్డి హాజరు అవుతారని చెప్పారు. ఈ సందర్భముగా విఆర్‌యస్‌అర్ ఫంక్షన్ హాలు నందు సభ ఏర్నాటు చేవామని చెప్పారు. కావున మండలంలోని సర్పంచు, యంపిటిసి, జెడ్‌పిటిసి సభ్యులు ఉదయం 10గంటలకు హాజరు కావాలని కోరారు.

## వాలంటీర్లు చేతివాటం

**మద్దికెర, జనవరి 2, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఓ వాలంటీర్ సాయినగర్ కాలనీ నందు నివసిస్తున్నటువంటి వృద్దులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అందచేయవలసినటువంటి పించన్లలో కోత విధించి పంపిణీ చేసినట్లు సమాచారం. ఏదిఏమైనప్పటికీ నూతన సంవత్సరం అవ్వతాతల్లో అనందం చూడాలన్న జగనన్న కోరిక మంచిగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాలంటరీలు చేతివాటంతో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును తగ్గించేందుకు సిద్దమయ్యారు. వాలంటరీలకు సరైన వేతనం కల్పించకపోవడం వల్ల ఇలా చేస్తున్నారా..లేక ప్రభుత్వంపై మచ్చ తేవడానికి చేస్తున్నారా..లేక మండలంలో టిడిపి పార్టీకి చెందిన వాలంటరీలు నియమించడం వల్ల ఇలా చేస్తున్నారా.. అర్థం కావడం లేదు. ప్రభుత్వానికి వెన్నముక అయిన వాలంటరీలు ప్రభుత్వ వెన్నముక విరచడం ఎంతవరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయడం సి.యం.జగన్‌కే సాధ్యం



**నందికొట్కూరు, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యం అయిందని పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ముభారక్ షాధిఖానాలో వృద్దులకు, వికలాంగులకు రూ.2500 నుండి రూ.2750కి పెంచిన వై.యస్.ఆర్. పెన్స న్ కానుక వారోత్స వాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కమీషనర్ పి.కిషోర్ మాట్లాడుతు పేదలు, వృద్దులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారికి సొంత ప్రయోజనాలకు భరోసాగా రూ.250 పెంచి రూ.2750లు నూతన సంవత్సరంలో పెంచడం జరిగిందని దీంతో అన్ని వర్గాల వారు లబ్ది పొందారని, అర్హులైన వారందరికి పథకాలు ప్రభుత్వం ఇస్తుందని వారు తెలిపారు. కౌన్సిలర్లు అబ్దుల్ రవూఫ్, మానాపడు అశోక్, లాలు ప్రసాద్, వైసిపి నాయకులు డి.రమేష్, మధుసూధన్‌రెడ్డి, పి.రమేష్, ఏసన్న, సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ



**మాలపల్లి(మంత్రాలయం), జనవరి 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాలపల్లి గ్రామ ంలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విధ్యనభ్యసిస్తున్న విధ్యార్థినీ, విధ్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను గ్రామ సర్పంచ్ సీతారామిరెడ్డి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యనభ్యసిస్తున్న విధ్యార్థులు కార్పొరేట్ స్థాయి విధ్యార్థులతో పోటీ పడేందుకు 8వ తరగతి విద్యార్థులకు ఈ ట్యాబ్‌లను మంజూరు చేసినట్లు చెప్పారు. కాబట్టి విధ్యార్థినీ, విధ్యార్థులు ఈ ట్యాబ్‌లను వినియోగించుకొని చదువులలో ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావా లని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం వహీమా, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సత్యనారా యణ, పంచాయతీ కార్యదర్శి స్వామినాథం, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రమీల, వాలంటీర్లు నాగన్న, నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు ..'



**కొలిమిగుండ్ల, జనవరి 2, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బెలుం గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ ఆలయంలో ఆలయ నిర్వహకులు బాచం వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో సమరసత చంద్రశేఖర్ తో పాటు పలువురు భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మరోవైపు మండలంలోని నందిపాడు, కల్వటాల, తిమ్మనాయినిపేట, ఎర్రగుడి, కనకాద్రిపల్లె, అంకిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి పురష్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విఆర్‌ఓ,విఆర్‌ఏలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోము

**హొళగుందజనవరి 2, ప్రభాతవార్త :** విఆర్‌ఓలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని మండల విఆర్‌ఓలు రోజా, విఆర్‌ఏ సంఘం ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు తలారి సిద్దలింగ, విఆర్‌ఏ సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య, మౌలాలిలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన హొళగుందలోని తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఓ సంఘం అధ్యక్షతన నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శనివారం రోజున ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అయినటువంటి చెన్నకేశవరెడ్డి విఆర్‌ఏ, విఆర్‌ఓలని అవినీతి పరులని వారికి వేరే ప్రమోషన్స్ ఇచ్చి అటెంటర్లుగా పంపియ్యాలని విఆర్‌ఓ, విఆర్‌ఏలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యల వల్ల విఆర్‌ఏ, విఆర్‌ఓల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. తక్షణమే ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏలు తిక్కయ్య, సిద్దలింగమ్మ, లక్ష్మీ, రాఘవేంద్ర, మహేష్, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, నాగరాజు తదితరులున్నారు.

## విఆర్‌ఏలను కించపరిచేలా మాట్లాడడం తగదు
- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి




**ఆలూరు, జనవరి 2, ప్రభాతవార్త :** విఆర్‌ఏలను కించపరిచేలా మాట్లాడిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని సిపిఐ మండల కార్యదర్శి షాకీర్ అన్నారు. సోమవారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పగలు, రాత్రి తేడాలేకుండా విధులు నిర్వహిస్తున్న విఆర్‌ఓ, విఆర్‌ఏలను కించపరిచేలా మాట్లాడడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే వారికి క్షమాపణ చెప్పాలని లేనియడల రాష్ట్రవ్యాప్తంగా విఆర్‌ఓ, విఆర్‌ఏలు నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, విఆర్‌ఓ సంఘం జిల్లా నాయకులు అమరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటలో సస్యరక్షణ

**మద్దికెర, జనవరి 2, ప్రభాతవార్త :** ప్రస్తుతం రబీ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ పంటలో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలను మద్దికెర వ్యవసాయ అధికారిణి హేమలత సోమవారం వివరించారు. వేరుశనగ పంటలో లద్దెపురుగు ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. ఈ లద్దెపురుగు రాత్రివేళల్లో ఆకులను తిని పంటను నాశనం చేస్తుందన్నారు. ఈ పురుగు నివారణకు ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.3గ్రా లీటరు నీటికి కలుపుకుని సాయంత్రం వేళల్లో పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే తిక్క ఆకుపచ్చ తెగులు కూడా గమనించడం జరిగింది. ఈ తెగులు ఆశించిన ఆకుల మీద నల్లటి మచ్చలు కాటుక రంగులో ఉండునని ఈ తెగులు నివారణకు హేగ్జా కొనాజోల్ 2మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించండి
- వైసిపి కర్నూలు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జడ్‌పిటిసి విరుపాక్షి



**చిప్పగిరి, జనవరి 2, ప్రభాతవార్త :** కడప జిల్లా, జిల్లా పరిషత్ చైర్మన్, కర్నూలు ఉమ్మడి జిల్లాల వైసిపి కోఆర్డినేటర్ అమర్‌నాథ్‌రెడ్డిని చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి మర్యాదపూర్వకంగా కలిసినట్లు సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి విరుపాక్షి మాట్లాడుతూ కర్నూలుకు వచ్చిన అమర్‌నాథ్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందచేసి నియోజకవర్గంలో వైసిపి పార్టీలో కార్యకర్తల సమస్యల గూర్చి కోఆర్డినేటర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ సమస్యలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అమర్‌నాథ్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో వైసిపి అభివృద్ధికి కృషి చేయాలని, జగన్ ఆశయాలు నెరవేరే విధంగా, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. 2024లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్డోన ఓబులేషు, కుందనగుర్తి నాగప్ప, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు మేనేజర్‌ని కలిసిన రైల్వే పింఛనర్స్



**మద్దికెర, జనవరి 2, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ మేనేజర్‌ను రైల్వే ఫించన్‌దారులు నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పెన్షనర్లకు ఉన్నటువంటి సమస్యలను పరిశీలించాలని ఫించన్‌దారులు పుల్లన్న, స్వామిదాసు, సీనయ్య, సుంకన్న, పెద్దలాలెన్న, రంగన్న, రాముడు తదితరులు కోరారు. అనంతరం మేనేజర్‌ను పూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్త పెన్షన్లు పంపిణీ



**దేవనకొండ, జనవరి 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామ పంచాయతీకి కొత్తగా మంజూరైన 14పెన్షన్లను మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ అమౌంట్ జనవరి నెల నుండి రూ.250లు అదనంగా పెంచి రూ.2750లు పెన్షన్ అందించడం జరిగిందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 98శాతం హామీలు మూడు సంవత్సరాల కాలంలో అమలు పరచడం జరిగిందన్నారు. వైసిపి నాయకులు యోగేశ్వర్ నాయుడు, మహాలింగడ్, రవి, రాము, తిప్పన్న, నడిపి లక్ష్మన్న, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.

## ల్యాండ్ సర్వేయింగ్ సర్టిఫికేట్ కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలి


**ఆలూరు, జనవరి 2, ప్రభాతవార్త :** ల్యాండ్ సర్వేయింగ్ సర్టిఫికేట్ కోర్సుకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ చిన్నపరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆలూరు ప్రభుత్వ పాల్‌టెక్నిక్ కళాశాలలో రాష్ట్ర సాంకేతిక విద్యాశిక్షణ మండలి ఆద్వర్యంలో 4నెలల ల్యాండ్ సర్వేయింగ్ సర్టిఫికేట్ కోర్సులో ప్రవేశానికి 10వ తరగతి ఉత్తీర్ణత, ఇంటర్, ఐటిఐ అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 7లోగ దరఖాస్తు చేసుకోవాలని 17నుండి శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. కోర్సు ఫీజు రూ.6వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9346237064కు సంప్రదించాలన్నారు.

## 'ధరల పెంపుతో నడ్డి విరుస్తున్న ప్రభుత్వం-మూలే'



**తుమ్మలపెంట(కొలిమిగుండ్ల), జనవరి 2, ప్రభాతవార్త :** నిత్యావసర సరుకులు, విద్యుత్ బిల్లులు, వివిధ రకాల పన్నులు ఇలా అన్నింటా ధరల పె ంపుతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని తుమ్మలపెంట, గోర్విమానుపల్లె గ్రామల్లో టిడిపి శ్రేణులు 'రాష్ట్రానికి ఇదేం కర్మ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట గ్రామ టిడిపి నాయకులు తోట అమర్‌నాథ్‌రెడ్డి, పరమేష్‌రెడ్డి, మల్లారెడ్డి, బాయికాట్ బ్రదర్స్, గోర్విమానుపల్లె టిడిపి నాయకులు మూలే హుస్సేన్‌రెడ్డి, బూత్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## తైక్వాండో విజేతలకు అభినందనలు




**నందా ్యల హాస్పటల్, జనవరి 2, ప్రభాతవార్త:** నిరంతర సాధన చేస్తే ఎలాంటి పథకాలు అయినా సాధించవచ్చని భవిష్యత్తులో కూడ జాతీయాస్థాయిలో పథకాలు సాధించి నంద్యాల జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు, జిల్లా తైకా ్వండో అధ్యక్షులు డా.గు ర్రాల రవికృష్ణ, ఎస్‌డిఆర్ స్కూల్ చైర్మన్ కొండారెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం తైకా ండో రాష్ట్రస్థాయి విజేతలుగా గెలుపొందిన వారికి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఆళ్లగడ్డలో గతవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల తైక్వాండో పోటీల్లో ఎస్‌డిఆర్ సూ ్కల్‌కు 17 సంవత ్సరాలలోపు విభాగంలో సాయితేజ, 14 సంవత ్సరాల లోపు విభాగంలో సూర్యతేజరెడ్డిలు కాంస్య పథకాన్ని సాధించారు. వీరిని సత్కరించారు. వీరికి శిక్షణ ఇచ్చిన సర్దార్, షాహినావాజిని అభినందించారు. ప్రముఖ రంగస్థల టివి, సీనినటుడు ఎస్‌ఆర్‌ఎస్ ప్రసాద్, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక




**తుగ్గలి, జనవరి 2, ప్రభాతవార్త :** డిసెంబరు 31న నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలకు ఎంపిక య్యారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్ సోమవారం తెలిపారు. 9వ తరగతి చదువుతున్న బి మానస, నవీన్ అనే విద్యార్థులు వైజాగ్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారన్నారు. దీంతో ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉమాతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్న భక్తులు



**నందికొట్కూరు, జనవరి 2, ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశీ సంధర్భంగా శ్రీలక్ష్మివేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు ఉత్తర ద్వారా గుండా ప్రవేశించి స్వామివారి దర్శనం చేసుకొని దక్షిణ ద్వారంలో బయటికి వచ్చారు. సోమవారం వేకువ జాముననే భక్తులు అధిక సంఖ్యలో ఆలయం వద్ద బారులుతీరి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ముక్కోటి ఏకాదశి పురస్కారించుకొని శ్రీరాముల వారిని, శ్రీఆంజనేయస్వామి పల్లకిలో ఆశీనులుకాగా పట్టణ పురవీధుల గుండా ఊరేగించగా ప్రజలు తిలకించారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**మిడుతూరు, జనవరి02, ప్రభాతవార్త ;** బ్రహ్మాండ నాయకుడు పేదల పాలిటి పెన్నిధి ముక్కోటి దేవతల ఆరాధ్యదైవం మూలవిరాట్ ఆపదల మొక్కలవాడు శ్రీ వెంకటేశ్వరస్వామికి ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రమైన మిడుతూరులోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి, భీరప్పస్వామి ఆలయాల్లో, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో, పీరు సాహెబ్‌పేట, దేవనూరు గ్రామాల్లో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కొలువైన దేవాలయాల్లో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం భక్తులు దేవాలయాలకు చేరుకుని ప్రత్యేక ద్వారంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా దేవాలయాల పరిధిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

## మృతుడి కుటుంబానికి 5లక్షలు చెక్కు అందించిన బివి



**ఎమ్మిగనూరు, జనవరి 02 ప్రభాతవార్త:** ఇటీవల నవంబర్ 17 వ తేదిన జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నా యుదు బాదుడే..బాదుదు చేపట్టిన కార్యక్రమంలో గుండె పోటుతో మృతి చెందిన బొజ్జ చిన్న నరసన్న కుటుంబానికి టిడిపి పార్టీ తరుపున రూ.5లక్షల చెక్కుని కుటుంబ సభ్యులకు ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి చేతులు మీదుగా అందచేశారు. ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరికి ఏ చిన్న కష్టం వచ్చినా జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ టిడిపి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ

ఫోటోరైటప్:2బిపిఎల్01: ఎంపిడివో శివరామయ్య

బనగానపల్లె,జనవరి2,ప్రభాతవార్త: మండలంలో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద నూతనంగా మంజూరైన పెన్షన్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు నేడు అందజేయనున్నట్లు ఎంపిడివో శివరామయ్య సోమవారం తెలిపారు.ఈ సందర్బంగా శివరామయ్య మాట్లాడుతూ మండలంలో 462 మందికి నూతనంగా పెన్షన్ మంజూరైందని ఒక్కొక్కరికి రూ.2750ల చొప్పున ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు అందివ్వనున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి లబ్దిదారులతోపాటు సంబంధిత అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

## వైకుంఠ ఏకాదశితో భక్తులతో కిట కిటలాడిన దేవాలయాలు

**కోవెలకుంట్ల, జనవరి 2,ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాదశి కావడముతో అన్ని దేవాలయాలు భక్తులతో కిట కిటలాడాయి. సోమవారము తెల్లవారు జామున 3గంటలకే అన్ని దేవాలయాల్లో మహిళు పురుషులు క్యూలో నిబడ్డారు. హిందువులకు అతి పవిత్రమైన పండుగ కావడముతో అన్ని వెంకటేశ్వర స్వామి దేవాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. పట్టణాలోనే కాక పల్లెలో కూడా అదికంగా మహిళలు పూజల్లో పాల్గొని దేవ దేవుడికి ముక్కుబడులు సమర్పించుకున్నారు.ముఖ్యంగా కోవెలకుంట్ల పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయం వద్ద బారీ క్యూ కనిపించింది. భక్తులు తాకిడిని తుట్టుకోవడానికి పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లు చేసింది. తెల్లవారు జామున 3గంటల నుండి క్యూలైను కనిపించింది.ఇక ఇ్కడ స్త్రీఉ, పురుషులు అనే తేడా లేకుండా కుటుంబ సమేతముగా స్వామిని దర్శించుకున్నారు.



## నయనందకరంగా శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి కళ్యాణమహోత్సవం

**బేతంచెర్ల,జనవరి2,ప్రభాతవార్త:** లోకకళ్యాణార్థం నిర్వహించిన స్వామివారి కళ్యాణంలో ఎదుర్కోళ్ల ఘట్టం భక్తులను ఆధా యత్మిక చింతనవైపు మళ్లేలా వేదపండితులు నిర్వహించారు.అనంతరం వేదపండితులు మంగళసూత్రధారణ,కన్యాదానం అంశాలను వివరిస్తూ స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించడం జరిగింది.స్వామివారి కళ్యాణాన్ని చూసిన భక్తులు పరవశించిపోయారు.ప్రతి సంవత్సరం స్వామివారి కళ్యాణానికి తరలివస్తున్న భక్తుల సంఖ్య పెరుగుతున్నప్పటికి అధికారయంత్రాంగం సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో పలువురు భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

**కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన మిద్దెపల్లె జట్టు :** ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో డోన్ మండలం మిద్దెపల్లెకు చెందిన కబడ్డీ జట్టు మొదటి విజేతగా నిలిచింది.న్యాయనిర్ణేతలు నరసింహ,శివలింగమయ్య, తిరుమలనాయక్, మధుల ఆధ్వర్యంలో 26జట్లు ఈ పోటీల్లో తలపడగా మిద్దెపల్లె జట్టు ప్రథమస్థానంలో,కొంతలపాడు జట్టు ద్వితీయస్థానంలో,ఆర్ఎస్ రంగాపురం జట్టు



తృతీయ,కొమరోలు జట్టు చతుర్ధస్థానంలో నిలిచాయి.విజేతలకు చైర్మన్ బి.సీతారామచంద్రుడు,ఈవో పాండురంగారెడ్డి నగదు బహుమతులను అందజేశారు.ఆయా కార్యక్రమాలలో డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి,రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు,పలువురు ప్రముఖులు,ఎస్ఐ శ్రీనివాసులు,ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు రీ ఓపెన్ కాకుండా పరిష్కరించండి



స్పందన కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

**కర్నూలు, జనవరి 2, ప్రభాతవార్త :** స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యత తో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి తో పాటు జిల్లా అధికారులు, మండలాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 5 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయని, ఇవి రిపీటెడ్ గా అవుతున్నాయని, వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆర్థిక అంశాలకు సంబంధించిన దరఖాస్తులు అయితే ఆ విషయాన్ని తెలియచేసే ఆప్షన్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. జగనన్నకు చెపుదాం ద్వారా జిల్లాకు చెందిన స్పందన అర్జీలు 83 వచ్చాయని, వాటిపై విచారణ చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లా మండల స్థాయి అధికారులు స్పందన కార్యక్రమానికి కచ్చితంగా హాజరుకావాలని ఆదేశించారు గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలు వివిధ సమస్యల పై సుదూర ప్రాంతాల నుంచి స్పందనలో ఇచ్చిన అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత కాలంలోనే పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా,మండల స్థాయి అధికారులను ఆదేశించారు...

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు -శిల్పా



పించన్లు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

**వెలుగోడు,జనవరి 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్ర పాణిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్త్రీ శక్తి భవనంలో మండలానికి నూతనంగా మంజూరు అయిన 174 పింఛన్లను అలాగే రూ.2500 నుండి రూ.2750లుగా పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏపిలో అమలు అవుతున్న తీరును దేశంలోని వివిధ రాష్ట్రాలు అదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి, యం.పి.పి.లాలం రమేష్, గ్రామ సర్పంచ్ వేల్పుల జైపాల్, జిల్లా అధికార ప్రతినిధి దేశం తిరుపంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా సహాకర సంఘం డైరెక్టర్ వెంకటేశ్వరమ్మ, వైకాపా నాయకులు రాంమోహాన్‌రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డి, నసిరుద్దీన్, శంకర్‌నాయక్, తెలుగు రమణ, ఎం.పి.టి.సి.చాంద్‌బాష,యం.పి.డి.ఓ.అమానుల్లాఖాన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## వార్డులో అభివృద్ధి పనులు సత్వరమే పూర్తిచేయాలి : మేయర్



**కర్నూలు మున్సిపల్, జనవరి 2, ప్రభాతవార్త:** నగరంలోని వార్డుల్లో అభివృద్ధి పనులు సత్వరం పూర్తిచేస్తున్నామని నగర మేయర్ బి వై రామయ్య స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని కోడుమూరు నియోజకవర్గ వార్డుల్లో రూ.1.88 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్, ఎంపీ సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌లు శంకుస్థాపన చేశారు. 38వ వార్డులో రూ.49.50 లక్షలతో, 39వ వార్డులో రూ.49.50 లక్షలతో, 40 వార్డులో రూ.89 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలాకాలను అవిష్కరించారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ నగరంలో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని మౌలిక సదుపాయాలను విస్తరించిన కాలనీలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విక్రంసింహారెడ్డి, సాంబశివరావు, ఎస్ఇ శేషసాయి, ఎంఈ షాకిర్, ఎఇ రసూల్, శానిటేషన్ ఇన్‌స్పెక్టరు ఏ శ్రీనివాసులు, నాయకులు గిరి, మాదాసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు



**వెల్దుర్తి,జనవరి2,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో వైకుంఠ(ముక్కోటి) ఏకాదశి పూజలను సోమవారం భక్తులు ఘనంగా నిర్వహించారు.వెల్దుర్తి పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామిసద్గురుసాయినాథ అయ్యప్ప స్వామి దేవాలయంలో, రామళ్లకోట వనంశ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో,శ్రీరంగాపురంలో పాలుట్లరంగస్వా మిదేవాలయంలో,మదార్‌పురంలో శ్రీలక్ష్మీప్రసన్నవెంకటేశ్వం స్వామి దేవాలయంలో అభిషేకంతో పాటు ప్రత్యేకపూజలు నిర్వహించారు.స్వామి అమ్మవార్ల కళ్యాణం అశేషభక్తజనుల నడుమ వైభవంగా జరిగింది.అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి బందోబస్తు చర్యలు చేపట్టారు.

**-వెల్దుర్తి జర్నలిస్టు కాలనీలో అట్టహాసంగా స్వామి వారి కళ్యాణం...**

స్థానిక జర్నలిస్టుకాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామిసద్గురుసా యినాథ అయ్యప్పస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు యార్లపాటిశ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్బంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు ఉత్తరద్వారదర్శనంతో స్వామి దర్శనమిచ్చారు.స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయకమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి,వ్యాపారవేత్త ప్రశాంత్‌కుమార్ దంపతుల సహకారంతో కళ్యాణోత్సవం జరిపించారు.ఈ కళ్యాణోత్సవానికి హాజరైన గ్రామపెద్దలు మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి దంపతులకు,డోన్ తహశీల్దార్ విదా ్యసాగర్‌కు ఆలయ కమిటీ శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటుచేశారు.ఉత్సవవిగ్రహాలను పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు.


**-రామళ్లకోట వనంశ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామికి కమనీయమైన కళ్యాణం....**

మండలంలోని రామళ్లకోట గ్రామంలో వెలసిన వనంశ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వెంకటేశ్వరస్వామి కళ్యాణం అశేషభక్త జనుల నడుమ కమనీయంగా సాగింది.వైకాపా తెదేపా నాయకులు వారి నాయకులను కళ్యాణానికి పిలిపించి స్వామివారి ఆశీరా ్వదాలు పొందారు.వారిని శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.పత్తికొండ ఎమ్మెల్యే తనయుడు కంగాటిరాంమోహన్‌రెడ్డి,వారి కుటుంబసభ్యులు హాజరై స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు,జిల్లాతెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,బాబుగౌడ్,శశి, రమణ,సుధాకర్‌గౌడ్,రాఘవేంద్రగౌడ్ తదితరులతో కలిసి వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి గ్రామనాయకులు రామక్రిష్ణఆచారి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని సత్కారం పొందారు.అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.పత్తికొండ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ వెంకటేశ్వరున్ని వేడుకున్నామన్నారు.

**--మదార్‌పురంలో కోలాహలంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం...**


మండలంలోని మదార్‌పురం గ్రామంలో వెంకటేశ్వరస్వామి కళ్యాణం కోలాహలంగా జరిగింది. స్వామి వారి కళ్యాణోత్సవానికి మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో రామళ్లకోట మాధవస్వామి,రాధాక్రిష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి దాదిరెడ్డి క్రిష్ణారెడ్డి, రామస్వామి,రామయ్య,సురే ంద్రనాథరెడ్డి,కొత్తూరువెంకటేశ్వరరెడ్డి,అల్లుగుండుశ్రీరాంరెడ్డి,డీలర్ శేషాలు,కోఆప్షన్ సభ్యులు మాలిక్‌బాష,ఓం మధు,బిటి.నాయుడు,వెల్దుర్తి వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ ప్రధాన అర్చకులు యార్లపాటిశ్రీధర్‌శర్మ, అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి,వ్యాపారవేత్త ప్రశాంత్‌కుమార్,కమిటీ సభ్యులు వి.యం.గోపినాథ్‌నాయుడు,హరిసింహానాయుడు,చిరంజీవి,మధు,మదార్‌పురం గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా కిటకిటలాడిన వైష్ణవాలయాలు



**బనగానపల్లె,జనవరి2,ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా బనగానపల్లె మండలంలోని వివిధ వైష్ణవ ఆలయాలలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయాలు కిటకిటలాడాయి.పట్టణంలోని కొండపేటలో చారిత్రాత్మకమైన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.రకరకాల పూలతోపాటు వివిధ విద్యుత్ దీపాలంకరణలో ఆలయాన్ని ముస్తాబు చేశారు.వేకువజామున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూలవీరాట్‌కు అభిషేకం నిర్వహించారు.ఉదయం 3గంటలకు వస్త్రాలంకరణ,తోమాలసేవ,అర్చన,సేవకాలం,బాలభోగనివేదంతోపాటు మంగళశాసనాలను ఆలయ కమిటీ నిర్వాహకులు,ఆలయ ప్రధాన అర్చకుడు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం అక్కడి నుంచి వైకుంఠద్వార దర్శనం ప్రారంభించారు.భక్తులు వేకువజాము నుండే వైకుంఠద్వార దర్శనానికి భారీగా బారులు తీరారు.భక్త సమాజం ఆధ్వర్యంలో భజనలతోపాటు కీర్తనలు ఆలపించారు.ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుజామున 4గంటల నుంచి స్వామివారి వాకిళ్లు భక్తుల దర్శనం కోసం తెరవడంతో గతంలో ఎన్నడులేని విధంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.బనగానపల్లె వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి దంపతులు మరియు వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి దంపతులు అలాగే ఎన్‌హెచ్ శంకర్‌రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ ముఖ్యసభ్యులు నూకల విజయుడు,లాయర్ బాబుల పర్యవేక్షణలో ఆలయపూల విద్యుత్ దీపాలంకరణ భక్తులకు లడ్డూప్రసాదాలు పంపిణీ జరిగింది.అదే విధంగా పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో,రవ్వలకొండ పై పూజలు అందుకుంటున్న బాలాంజనేయస్వామి దేవాలయంలో భక్తులు స్వామివార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు



**మహానంది, జనవరి 2, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో ప్రతే ్యక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు రవిశంకర్ అధ్వర్యంలో తెల్లవారుజామునే శ్రీకోదండరామస్వామి వారు హైయాగ్రీయ అలంకారంలో ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచా ్చరు. తిరుప్పావై సేవ, అర్చన, సేవాకాలం అనంతరం తీర్థప్రసాదాలు పంపిణి చేశారు. ఆలయంలో శ్రీకోదండరాములస్వాముల వారి ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో లక్షపుష్పార్చన, అలంకార హారతి, నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు. క్షేత్రానికి భక్తులు అధికసంఖ్యలో స్వామివార్లను దర్శించుకునేందుకు వచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలి మండలి సభ్యులు, ఆలయ ఉద్యోగులు తదితరులున్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసమే సైకిల్ యాత్ర



గుర్రం చైతన్యను ఆశీర్వదిస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం,జనవరి 2,ప్రభాతవార్త:** సమాజంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసమే సైకిల్ యాత్ర చేపట్టినట్లు నెల్లూరుకు చెందిన గుర్రం చైతన్య అన్నారు.సోమవరం ఈ సైకిల్ యాత్ర మంత్రాలయం వచ్చిన సందర్భంగా చైతన్య విలేకరులతో మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో ఈ సైకిల్ యాత్ర ప్రారంభించినట్లు చెప్పారు.ముందుగా చైతన్యకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నారాయణశెట్టి,ఎంపిటిసి వెంకటేష్ శెట్టి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గ్రామదేవత మంచాలమ్మకు మంగళ హారతులిచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు చైతన్యను ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.ప్లాస్టిక్ రహిత సమాజం కోసం సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు.కర్ణాటక,మహారాష్ట్రతో పాటు సుమారు 26 రాష్ట్రాల్లో 5000 కి,మీ మేర ఏడాదిన్నర కాలంపాటు ఈ యాత్ర కొనసాగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్రినాథ్‌శెట్టి,దామోదర్ గుప్తా,ప్రహ్లాద,రమేష్, లక్ష్మయ్య,బసవరాజు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మినీ మీటింగ్ హాల్‌ను ప్రారంభించిన కలెక్టర్



**కర్నూలు, జనవరి, 02, ప్రభాతవార్త :** కలెక్టరేట్‌లో ఆధునీకరించిన మినీ సమావేశ మందిరాన్ని పూర్తి స్థాయిలో సమావేశాలకు వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర రావు అధికారులకు దిశానిర్దేశం చేశారు.కలెక్టరేట్ లో ఆధునీకరించిన మినీ కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వర రావు తదతరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మినీ సమావేశ మందిరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మినీ సమావేశ మందిరాన్ని ఉన్నతాధికారుల తో రివ్యూ సమావేశాలు నిర్వహించడంతో పాటు మండల స్థాయి అధికారులతో పాటు సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలోనే జిల్లాను ముందంజలో ఉంచడానికి సమిష్టి కృషి చేయాలన్నారు. అదే విధంగా అత్యవసర సమావేశాలు నిర్వహించుకోవడానికి కూడా మినీ సమావేశ మందిరం ఎంతో దొహదపడుతుందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశ మందిరాన్ని ఆధునీకరణకు కృషి చేసిన కర్నూలు నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ మరియు హౌసింగ్ అధికారులను అభినందించారు.

## నూతన సంవత్సరంలో ఉత్సాహంతో పనిచేయండి- జిల్లా కలెక్టరు



కలెక్టరుకు నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

**నంద్యాల, జనవరి 2, ప్రభాతవార్త:** నూతన సంవత ్సరంలో జిల్లా అధికారులంతా ఉత్సాహంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు ఒక్కొక్కరుగా కలెక్టరును కలిసి 2023 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్నిశాఖల అధికారులు ఒక్కొక్కరుగా పాల్గొన్నారు. ఈసందర భంగా కలెక్టరు నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేశారు. ఆయన మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో, ఉత్సాహంతో జిల్లా అధికారులు బాగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని అకాంక్షిస్తు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఉద్యోగి తనకు నిర్దేశించిన అంశాలను పరిగణలోకి తీసుకొని పరిపాలన పరంగా మంచి సాధించేందుకు కృషిచేయాలని కోరారు. డిఆర్వో పుల్లయ్య, తంగేడంచు నోడల్ అఫీసర్ డా.ఏ రామకృష్ణరావు, డిఎంఅండ్‌హెచ్ఓ డా.వెంకటరమణ, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డి, డిఇఓ ఎం అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డితో పాటు వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు. ఈనెల నుంచి వృద్దాప్య పెన్షన్లు రూ.2500 నుంచి 2750లకు పెంచుతూ ప్రతి అవ్వకు, తాతకు ఇచ్చేందుకు రంగం సిద్దం చేశారు. ఇక ప్రతినెలా ఇదే మొత్తాలను అందరికి అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టరు పేర్కొన్నారు.

## డిఇఓకు షోకాజ్ నోటీసు జారీచేసిన రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ

**నందా ్యల విద్య, జనవరి 2, ప్రభాతవార్త:** నందా ్యల జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధకు రా ష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ షోకాజ్ నోటీసు మెమో నం.1/పిఆర్ఐ.ఎస్ఇసి/ క్యాంపు/ 2022 మేరకు జారీచేశారు. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల జిల్లా పరిధిలోని జూపాడుబంగ్లామండలం పోతిరెడ్డిపాడు దగ్గరున్న చాబోలు గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలను శనివారం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ అకస్మికంగా తనిఖీచేశారు. ఈతనిఖీల్లో ఆయన పరిశీలించిన అంశాలను వివరించారు. ఆ పాఠశాలలో 19 మంది విద్యార్థులున్నారు. నిబంధనల మే రకు ఒక ఉపాధ్యాయున్ని విద్యార్థుల సంఖ్య అధికంగా పాఠశాలకు డిప్యూ టేషన్ వేయాల్సి ఉంది కానీ వేయలేదు. ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు డిఎస్సీ మాధ్యు చదవగా మరొక ఉపాధ్యాయుడు డబుల్ మాస్టర్ డిగ్రీ, ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్‌లో చేశారు. ఆ ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబ ంధించి టెక్స్ట్ బుక్కులు కూడ చదవలేని పరిస్థితుల్లో ఉన్నారని చాల మంది పిల్లలు వర్కుబుక్‌లో ఒక్కపేజి కూడ రాయలేదని ఉపాధ్యాయులు నోట్‌బు క్కులను ఒక్కపేజి కూడ ఏమాత్రం పరిశీలించలేదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన అదేశాల మేరకు ఫౌండేషన్ స్కూల్స్, ఫౌండేషన్ ప్లస్ స్కూల్స్ ఇదే పరిస్థితుల్లో ఉన్నాయా అన్న అనుమానాలు కలుగుతున్నా యన్నారు. సంబంధిత మండల విద్యాశాఖాధికారి,జిల్లా విద్యాశాఖాధికారి ఈఏడాది జూలై నుంచి ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ ప్రశ్నించారు. ఈషోకాజ్‌కు 7 రోజుల్లో డిఇఓ వివరణ ఇవ్వాలని స్పందించకపోతే భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు.